చేసుకుంటూ ఉంటారు. బాప్‌దాదా పిల్లలకు సదా ఆజ్ఞాకారి. అందువలనే అవ్యక్తంగా ఉన్నప్పటికీ వ్యక్తంలోకి రావల్సి వస్తుంది. కానీ ఎలా తయారవ్వాలి? అవ్యక్తంగా అవ్వాలా లేదా వ్యక్తంలోకి రావాలా? అవ్యక్తంగా అవ్వండి. అవ్యక్తంగా అవ్వటం ద్వారా బాబా వెంట నిరాకారి అయ్యి ఇంటికి వెళ్తారు. ఇప్పుడు వయా స్థితి వరకు చేరుకోలేదు.ఫరిస్తా స్వరూపం నుండి నిరాకారి అయ్యి ఇంటికి వెళ్తారు. ఇప్పుడు ఫరిస్తా స్వరూపంగా అయ్యారా! అదృష్టం యొక్క రేఖను సంపన్నం చేసుకున్నారా? సంపన్న చిత్రమే ఫరిస్తా. మంచిది.

నలువైపుల ఉన్న దేశ, విదేశీ పిల్లలందరి స్నేహి పిల్లల యొక్క స్నేహం యొక్క మనస్సు యొక్క ధ్వని, సంతోషం యొక్క పాట మరియు మనస్సు యొక్క సమాచారాల యొక్క పత్రాలకు బదులుగా బాప్‌దాదా పిల్లలందరికీ కోటానుకోట్ల ప్రియస్మృతులతో పాటు ఏమి బదులిస్తున్నారంటే - సదా స్మృతితో అమరభవ యొక్క వరదాని అయ్యి ముందుకు వెళ్ళండి మరియు ముందుకి తీసుకువెళ్తూ ఉండండి. ఉత్సాహ, ఉల్లాసాలతో ఉండే పిల్లలందరికీ బాప్‌దాదా స్వ ఉన్నతి మరియు సేవా ఉన్నతి యొక్క శుభాకాంక్షలు ఇస్తున్నారు, శుభాకాంక్షలు. సదా వెంట ఉండాలి. సదా సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వాలి ఇలా సర్వ వరదాని పిల్లలకు మరలా ప్రియస్మృతులు ఇస్తున్నారు. ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంగమయుగంలో ప్రాప్తుల యొక్క అధికారాల ద్వారా విశ్వరాజ్యాధికారి.....8-4-84

జ్ఞానసూర్యుడైన శివబాబా తన యొక్క సఫలతా సితారలతో మాట్లాడుతున్నారు -

బాప్‌దాదా ఈరోజు స్వరాజ్యాధికారి శ్రేష్టాత్మల యొక్క దివ్యసభను చూస్తున్నారు. విశ్వరాజ్యసభ మరియు స్వరాజ్యసభ. ఇది సంగమయుగీ సభ మరియు అది సత్యయుగీ సభ. రెండు సభలకు అధికారిగా శ్రేష్టాత్మలైన మీరే అవుతున్నారు. స్వరాజ్యాధికారియే విశ్వరాజ్యాధికారిగా అవుతారు. ఈ డబల్ నషా సదా ఉంటుందా? బాబా వారిగా అవ్వటం అంటే అనేక అధికారాలను పొందటం. ఎన్ని రకాలైన అధికారాలు పొందారో తెలుసా? అధికారాల మాలను స్మృతి చేయండి. మొదటి అధికారం - పరమాత్మ పిల్లలుగా అయ్యారు అంటే సర్వశ్రేష్ట గౌరవనీయ పూజ్యనీయ ఆత్మగా అయ్యే అధికారం పొందారు.బాబా పిల్లలుగా అవ్వకుండా పూజ్యనీయ ఆత్మగా అయ్యే అధికారాన్ని పొందలేరు. కనుక మొదటి అధికారం - పూజ్యనీయ ఆత్మగా అయ్యారు. రెండవ అధికారం - జ్ఞానఖజానాలకు యజమానిగా అయ్యారు అంటే అధికారిగా అయ్యారు.మూడవ అధికారం - సర్వప్రాప్తుల యొక్క ప్రాప్తికి అధికారిగా అయ్యారు. నాల్గవ అధికారం - సర్వ కర్మేంద్రియజీత్‌గా, స్వ రాజ్యాధికారిగా అయ్యారు. ఈ అన్ని అధికారాల ద్వారా మాయాజీత్ నుండి జగత్‌జీత్ విశ్వరాజ్యాధికారి అవుతున్నారు. మీ యొక్క ఈ సర్వ అధికారాలను స్మృతిలో ఉంచుకుని సమర్ధ ఆత్మగా అవుతున్నారు. సమర్ధంగా అయ్యారు కదా!

స్వరాజ్యం మరియు విశ్వరాజ్యం పొందటానికి విశేషంగా మూడు విషయాల ధారణ ద్వారానే సఫలత పొందారు.ఏ శ్రేష్టకార్యమైనా సఫలత పొందటానికి అధారం - త్యాగం, తపస్య


Created by Universal Document Converter

మరియు సేవ. ఈ మూడు విషయాల ఆధారంగా సఫలత లభిస్తుందా లేక లేదా అనే ప్రశ్నే రాదు. ఎక్కడ ఈ మూడు విషయాల యొక్క ధారణ ఉంటుందో అక్కడ సఫలత లభించే ఉంటుంది. లభించే ఉంది. ఏ విషయం యొక్క త్యాగం చేయాలి? కేవలం ఒక విషయం యొక్క త్యాగం సర్వత్యాగాలను స్వతహాగా మరియు సహజంగా చేయిస్తుంది. ఆ ఒక త్యాగం - దేహాభిమానం యొక్క త్యాగం, హద్దులో నాది అనే దానిని సహజంగా త్యాగం చేయిస్తుంది. ఈ హద్దు యొక్క నాది అనేది తపస్య మరియు సేవ నుండి వంచితం చేసేస్తుంది. ఎక్కడ హద్దు యొక్క నాది అనేది ఉంటుందో అక్కడ త్యాగం, తపస్య మరియు సేవ ఉండవు. హద్దు యొక్క నాది, నేను ఈ ఒక విషయం యొక్క త్యాగం ఉండాలి. నేను మరియు నాది అనేది సమాప్తి అయిపోతే ఇక ఏమి మిగులుతుంది? బేహద్. నేను శుద్ధాత్మను మరియు నాకు ఒక శివబాబా తప్ప మరెవ్వరు లేరు.నాకు ఒక బాబాయే. ఇలా ఎక్కడైతే బేహద్ తండ్రి అయిన సర్వశక్తివంతుడు ఉంటారో అక్కడ సఫలత సదా వెంట ఉంటుంది.ఈ త్యాగం ద్వారా తపస్య కూడా రుజువు అవుతుంది కదా! తపస్య ఏమిటి? నేను ఒకని వాడినే.ఒకని శ్రేష్టమతంపై నడిచేవాడిని. దీని ద్వారా ఏకీరసస్థితి స్వతహాగా తయారవుతుంది. సదా ఒకే పరమాత్ముని స్మృతి - ఇదే తపస్య. ఏకీరసస్థితియే శ్రేష్టాసనం. కమలపుష్ప సమానస్థితియే తపస్యకు ఆసనం. త్యాగం ద్వారా తపస్య కూడా స్వతహాగా రుజువు అవుతుంది. ఎప్పుడైతే త్యాగం మరియు తపస్య స్వరూపంగా అయిపోతారో అప్పుడు ఏం చేస్తారు? నాది అనే త్యాగం, నేను అనేది సమాప్తి అయిపోయింది. ఒకే సంలగ్నతలో నిమగ్నమై తపస్వీగా అయిపోతే సేవ లేకుండా ఉండలేరు. ఈ హద్దు యొక్క నేను మరియు నాది అనేది సేవ చేయనివ్వదు. త్యాగి మరియు తపస్వీమూర్తి పిల్లలే సత్యమైన సేవాధారులు. నేను ఇది చేసాను, నేను ఇలాంటివాడిని ఈ దేహాభిమానం కొద్దిగా వచ్చినా సేవాధారికి బదులు ఏమి అయిపోతారు? కేవలం పేరుకి సేవాధారిగా అవుతారు. సత్యమైన సేవాధారిగా అవ్వలేరు. సత్యమైన సేవకు పునాది - త్యాగం మరియు తపస్య.ఇటువంటి త్యాగి, తపస్వీ సేవాధారి సదా సఫలతా స్వరూపులు.విజయం, సఫలత వారి కంఠహారంగా అవుతాయి. జన్మసిద్ధఅధికారంగా అవుతాయి. బాప్‌దాదా విశ్వంలో పిల్లలందరికీ ఇదే శ్రేష్టశిక్షణ ఇస్తున్నారు, త్యాగి అవ్వండి, తపస్వీ అవ్వండి, సత్యమైన సేవాధారిగా అవ్వండి అని.

ఈరోజుల్లో ప్రపంచం మృత్యుభయం యొక్క ప్రపంచం. (తుఫాను వచ్చింది) ప్రకృతి యొక్క అలజడిలో మీరు అచంచలంగా ఉంటున్నారు కదా! తమోగుణి ప్రకృతి యొక్క పని, అలజడి చేయటం. మరియు అచంచల ఆత్మలైన మీ కార్యం, ప్రకృతిని కూడా పరివర్తన చేయాలి. క్రొత్తదేమీ కాదు. ఇవన్నీ జరగాల్సిందే. అలజడిలోనే అచంచలంగా అవుతారు.కనుక స్వరాజ్యధికారి సభ యొక్క నివాసీ శ్రేష్టాత్మలకు అర్ధమైందా! ఇది కూడా రాజ్యసభ కదా! రాజయోగి అంటే స్వయానికి రాజు. రాజయోగి సభ అంటే స్వరాజ్యసభ. మీరందరు కూడా రాజ్యనేతలు అయ్యారు కదా! వారు దేశం యొక్క రాజ్యనేతలు మరియు మీరు స్వరాజ్య నేతలు.నేత అంటే నీతి ప్రకారం నడిచేవారు. మీరు ధర్మనీతి, స్వరాజ్య నీతి ప్రకారం నడిచే స్వరాజ్యనేతలు.యదార్ధ శ్రేష్టనీతి అంటే శ్రీమతం. ఈ నీతి క్రారం నడిచేవారే సఫల నేతలు.

బాప్‌దాదా దేశ నేతలకు శుభాకాంక్షలు ఇస్తున్నారు.ఎందుకంటే శ్రమ చేస్తున్నారు కదా! భలే రకరకాలుగా ఉంటారు. అయినప్పటికీ దేశం పట్ల సంలగ్నత ఉంటుంది. మా రాజ్యం

Created by Universal Document Converter

అమరంగా ఉండాలి అనే సంలగ్నతతో శ్రమ చేస్తున్నారు కదా! మన భారతదేశం ఉన్నతంగా ఉండాలి. ఈ సంలగ్నత స్వతహాగానే శ్రమ చేయిస్తుంది. ఇప్పుడు ధర్మశక్తి మరియు రాజ్యశక్తి రెండు వెనువెంట ఉండే సమయం వస్తుంది. అప్పుడే విశ్వంలో భారతదేశం యొక్క జయజయకారాలు వస్తాయి. భారతదేశమే లైట్‌హౌస్ అవుతుంది. అందరి దృష్టి భారతదేశం వైపుకి వస్తుంది. భారతదేశాన్నే విశ్వప్రేరణకు పుంజంగా అనుభవం చేసుకుంటారు. భారతదేశమే అవినాశి ఖండం. అవినాశి బాబా యొక్క అవతరణ భూమి. అందువలనే భారతదేశం యొక్క మహత్వం సదా మహాన్‌గా ఉంటుంది. మంచిది.

అందరు మీ యొక్క మధురఇంటికి చేరుకున్నారు. బాప్‌దాదా పిల్లలందరికీ వచ్చినందుకు అభినందనలు తెలుపుతున్నారు. భలే వచ్చారు. బాబా ఇంటికి శృంగారం వచ్చారు అని. మంచిది.

సఫలతా సితారలకు, సదా ఏకీరసస్థితి యొక్క ఆసనంపై స్థితులై ఉండే తపస్వీ పిల్లలకు, సదా ఒకే పరమాత్మ శ్రేష్టస్మృతిలో ఉండే మహానాత్మలకు, శ్రేష్టభావన, శ్రేష్టకామనను పూర్తి చేసే విశ్వకళ్యాణకారి సేవాధారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## ప్రభువు యొక్క ప్రేమ బ్రాహ్మణజీవితానికి ఆధారం ...... 10-4-84

ప్రేమ సాగరుడు అయిన శివబాబా ప్రభువు యొక్క ప్రేమలో పాలింపబడే శ్రేష్టాత్మలతో మాట్లాడుతున్నారు.

ఈరోజు స్నేహి, సహయోగి, సహజయోగి ఆత్మలను చూస్తున్నారు. అందరూ యోగీ ఆత్మలే. ఇది యోగుల సభ అని అంటారు. అందరూ యోగులే అంటే ప్రభువుకు ప్రియమైన ఆత్మలే కూర్చున్నారు. ఎవరైతే ప్రభువుకు ప్రియమనిపిస్తారో వారు ప్రపంచానికి ప్రియమనిపిస్తారు. అందరికీ ఆత్మిక నషా, ఆత్మీయత, ఆత్మిక అభిమానం సదా ఉంటుందా? మేము పరమాత్మకి ప్రియం, జగత్తుకు ప్రియంగా అయ్యాము అని. కేవలం ఒక అర్థ ఘడియ దృష్టి పడాలి అని భక్తులు దప్పికతో ఉన్నారు మరియు దానినే మహానతగా భావిస్తున్నారు. కానీ మీరు ఈశ్వరీయ ప్రేమకు పాత్రులుగా అయిపోయారు. ప్రభువుకు ప్రియంగా అయిపోయారు. ఇది ఎంత మహాభాగ్యం? ఈనాడు ప్రతీ ఆత్మ బాల్యం నుండి మృత్యువు వరకు ఏమి కోరుకుంటుంది? తెలివితక్కువ పిల్లవాడు కూడా జీవితంలో ప్రేమ కావాలనుకుంటాడు. ధనం తర్వాత. కానీ ముందు ప్రేమ కావాలనుకుంటారు. ప్రేమ లేకపోతే జీవితం నిరాశగా, నీరసంగా అనుభవం చేసుకుంటారు. కానీ మీకు పరమాత్మ ప్రేమ లభించింది. పరమాత్మకు ప్రియంగా అయ్యారు. దీనికంటే గొప్ప విషయం ఇంకేమిటి? ప్రేమ ఉంటే ప్రపంచం ఉంటుంది. ప్రాణం ఉంటుంది. ప్రేమ లేకపోతే ప్రపంచంలేదు, ప్రాణం లేదు. ప్రేమ లభించింది అంటే ప్రపంచం లభించినట్లే. ఇటువంటి ప్రేమ యొక్క శ్రేష్టభాగ్యాన్ని అనుభవం చేసుకుంటున్నారా? ప్రపంచం దీని కోసం దప్పికతో ఉంది. ఒక్క బిందువు కోసం దప్పికగా ఉన్నారు. కానీ పిల్లలైన మీకు ప్రభువు ప్రేమ మీ సంపద. ఈ ప్రభువు యొక్క ప్రేమతోనే పాలింపబడుతున్నారు అంటే బ్రాహ్మణజీవితంలో ముందుకు వెళ్తున్నారు. అలా అనుభవం చేసుకుంటున్నారు కదా! ప్రేమ సాగరంలో లవలీనం అయ్యి ఉంటున్నారా? లేక


Created by Universal Document Converter